నైట్రోజన్ దాని సమ్మేళనాలు

అమ్మోనియా

1. అమ్మోనియం క్లోరైడ్‌పై పొడిసున్నం చర్యను సమీకరణం రూపంలో తెల్పండి?

జ. $2NH_4Cl + CaO \rightarrow CaCl_2 + H_2O + 2NH_3$

2. అమ్మోనియాను గాలి అధోముఖ స్థాన చలనం ద్వారా సేకరించడానికి కారణం?

జ. అమ్మోనియం గాలి కంటే తేలిక

3. ఎక్కువగా పీల్చితే కాలేయానికి, కళ్లకు నష్టాన్ని కల్గించే వాయువు?

జ. అమ్మోనియం

4. అమ్మోనియం నీటిలో కరిగి ఏర్పరిచే పదార్థం?

జ. అమ్మోనియం హైడ్రాక్సైడ్ (NH_4OH)

5. అమ్మోనియా ఘనీభవన స్థానం?

జ. -78^oC

6. అమ్మోనియాలో వేసిన ఎర్ర లిట్మస్ నీలిగా మారడానికి కారణం?

జ. అమ్మోనియం క్షార స్వభావం కలది.

7. అమ్మోనియాలో మండుచున్న పుల్ల వెంటనే ఆరిపోవడానికి కారణం?

జ. అమ్మోనియం దహనశీలికాదు, దహన దోహదకారి కాదు.

8. HClలో ముంచిన గాజు కడ్డీతో తెల్లని దట్టమైన పొగల నిచ్చే వాయువు?

జ. అమ్మోనియా

9. అమ్మోనియం సల్ఫేట్ సాంకేతికం?

జ. $(NH_4)_2SO_4$

10. ప్లాటినం ఉత్ప్రేరక సమక్షంలో అమ్మోనియా ఆక్సీకరణం చెంది ఏర్పరిచే పదార్థాలు?

జ. నైట్రిక్ ఆక్సైడ్(NO)

11. క్యూప్రిక్ ఆక్సైడ్‌పైకి అమ్మోనియాను పంపితే ఆక్సీకరణం చెంది ఏర్పరిచే వాయువు?

జ. నైట్రోజన్

12. అధిక పరిమాణంలో ఉన్న క్లోరిన్‌తో అమ్మోనియా చర్య పొందగా ఏర్పడే పదార్థం?

జ. నైట్రోజన్ ట్రై క్లోరైడ్(NCl_3)

13. ఫెర్రిక్ హైడ్రాక్సైడ్ రంగు?

జ. జేగురు రంగు

14. అల్యూమినియం హైడ్రాక్సైడ్ సాంకేతికం?

జ. $Al(OH)_3$

15. అల్యూమినియం హైడ్రాక్సైడ్ రంగు?

జ. తెల్లని జిగురు వంటి పదార్థం

16. క్యూప్రమ్మోనియం హైడ్రాక్సైడ్ ఫార్ములా?

జ. $Cu(NH_3)_4(OH)_2$

17. సోడామైడ్ సాంకేతికం?

జ. $NaNH_2$

18. పొటాషియం అమ్మోనియాతో చర్య పొంది హైడ్రోజన్ వాయువుతో పాటు ఏర్పరిచే పదార్థం?

జ. పొటాషియం ఎమైడ్(KNH_2)

19. మంచు తయారీలో శీతలీకరణిగా ఉపయోగించే వాయువు?

జ. అమ్మోనియా

20. మంచి ద్రావణిగా ఉపయోగపడేది?

జ. అమ్మోనియా

21. కొన్ని లోహహైడ్రాక్సైడ్‌లు అంటే (Cu, Zn)లు కరిగే ద్రావణం?

జ. అధిక అమ్మోనియం హైడ్రాక్సైడ్

22. అధిక ఆక్సిజన్ సమక్షంలో అమ్మోనియా ఆక్సీకరణం చెంది ఏర్పడే పదార్థం?

జ. NO_2(నైట్రోజన్ డయాక్సైడ్)

23. అధిక అమ్మోనియా హైడ్రాక్సైడ్‌ను జింక్ హైడ్రాక్సైడ్‌కు కలిపితే ఏర్పడే పదార్థం?

జ. జింక్ అమ్మోనియం హైడ్రాక్సైడ్

24. అమ్మోనియాతో చర్య పొంది తెల్లని దట్టమైన పొగలను ఏర్పరిచే వాయువులు?

జ. క్లోరిన్, నైట్రోజన్

25. సమన్వయ సమ్మేళనానికి ఉదాహరణ?

జ. క్యూప్రమ్మోనియం హైడ్రాక్సైడ్

26. బట్టల సోడా/వాషింగ్ సోడా రసాయన నామం?

జ. సోడియం కార్బొనేట్

27. అమ్మోనియం ఆక్సీకరణం చెందితే ఏర్పడే పదార్థం?

జ. నైట్రిక్ ఆక్సైడ్

28. అమ్మోనియాతో పొంటెన్ ప్రయోగం చేస్తే ఏం గ్రహించొచ్చు?

జ. అమ్మోనియా నీటిలో ఎక్కువగా కరుగుతుంది.

అమ్మోనియా క్షారత్వం కలిగి ఉంటుంది.

29. నీలి రంగు అవక్షేపం ఉన్న పదార్థం?

జ. కాపర్ హైడ్రాక్సైడ్($Cu(OH)_2$)

30. బేకింగ్ సోడా/తినే సోడా రసాయన నామం?

జ. సోడియం బైకార్బొనేట్ ($NaHCO_3$)